## శ్రీమతి సూరపనేని అంజనం మరియు శ్రీమతి సూరపనేని విమలాదేవి స్మారక

### కవితా రచన పోటీలు



బాల కుటీర్ కు ఆత్మీయురాలైన స్వర్గీయ శ్రీమతి సూరపనేని విమలాదేవి గారు మరియు వారి తల్లి గారైన స్వర్గీయ శ్రీమతి సూరపనేని అంజనం గారి స్మృతిగా రాష్ట్రస్థాయి కవితా రచన పోటీలు నెలకొల్పబడినవి.

**25-11-2025**

**విభాగములు: సీనియర్స్, జూనియర్స్**

**అంశము:**

**ఉదయం 10:30 గం॥ కు ప్రకటించబడును**

**పోటీ సమయము :**

**ఉదయం 11:30 గం॥ నుండి 12:30 గం॥ వరకు**

**నియమాలు:**

- ప్రతి పాఠశాల తరఫున ఒక్కొక్క విభాగము నుండి ఐదుగురు విద్యార్థులు అనుమతించబడుదురు.
- అట్ట, కలము తెచ్చుకొనవలెను.
- కాగితము ఇవ్వబడును.
- ప్రకటించిన అంశంపై కవిత వ్రాయవలెను.

## విభాగములు

సీనియర్స్ - 8,9,10 తరగతులు

జూనియర్స్- 5,6,7 తరగతులు

## వ్యక్తిగత బహుమతులు

వ్యక్తిగత పోటీలన్నింటియందు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములలో నిలచిన విజేతలకు నగదు, జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రము ఇవ్వబడును.

| | |
|---|---|
| సర్వోత్తమ | - 2000/- |
| విశిష్టోత్తమ | - 1500/- |
| ఉత్తమ | - 1000/- |

## బృందగాన బహుమతులు

ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములలో నిలచిన బృందములకు నగదు, సభ్యులందరికీ జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రములు ఇవ్వబడును. గెలిచిన బృందాల గురువులు సత్కరింపబడతారు.

| | బృందమునకు | గురువునకు |
|---|---|---|
| సర్వోత్తమ | 5000/- | 4000/- |
| విశిష్టోత్తమ | 4000/- | 3000/- |
| ఉత్తమ | 3000/- | 2000/- |

## రిజిస్ట్రేషన్ నియమాలు

1. పాల్గొనదలచిన పాఠశాలలు తమ విద్యార్థుల వివరములతో కూడిన పాఠశాల ధృవీకరణ పత్రమును రిజిస్ట్రేషన్ ఫామ్ లో అప్ లోడ్ చేయాలి.
2. పాఠశాలలు ప్రక్కన ఇవ్వబడిన QR కోడ్ స్కాన్ చేసి లేదా స్కూల్ వెబ్ సైట్ www.svbk.in లో ఇచ్చిన గూగుల్ ఫామ్ లింకు నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
3. పోటీలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఆన్లైన్ లో మాత్రమే జరుగును. ఆఫ్ లైన్ రిజిస్ట్రేషన్‌లు ఆమోదించబడవు.
4. స్పాట్ రిజిస్ట్రేషన్ / వ్యక్తిగత నమోదులు అనుమతించబడవు.
5. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థి / విద్యార్థులు ఏదేని కారణంగా రాలేని పక్షంలో, వారి బదులుగా వచ్చే విద్యార్థి / విద్యార్థులు పాఠశాల ధృవీకరణ పత్రాన్ని పోటీరోజు తెచ్చుకొనవలెను.

# శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్

## గుంటూరు

# లలితకళా ఉత్సవం

## డిసెంబర్ 10, 2025

లలిత కళలను ప్రోత్సహించడం కోసం బాల కుటీర్ గత 30 సంవత్సరాలుగా సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన గరిగె ప్రభావతి గారి స్మృతి దినోత్సవ సందర్భంగా లలితకళా ఉత్సవాన్ని జరుపుతున్నది. ప్రతిభావంతులైన బాలలకు "ప్రతిభా పల్లవం" పురస్కారాన్ని, బాల సేవా తత్పరులకు "మంగాదేవి విశిష్ట సేవా" పురస్కారాన్నీ, బాల సాహితీవేత్తలకు "మంగాదేవి బాల సాహిత్య" పురస్కారాన్నీ, మహిళాభ్యున్నతికి విశేష సేవ చేస్తున్న అతివలకు "మాలతీ ప్రమదా" పురస్కారాన్ని అందజేసి సత్కరిస్తున్నది.

అంతేగాక బాలలలోని సృజనాత్మకతను ప్రోత్సహించుటకు రాష్ట్రస్థాయిలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నది. మీ పాఠశాల బాలలను ఈ పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తారని ఆశిస్తూ.... **- బాల కుటీర్ కుటుంబం**

| | | |
|---|---|---|
| 20-11-2025<br>05:00pm | రిజిస్ట్రేషన్ ఆఖరి తేది<br>(ఆన్లైన్ మాత్రమే) | |
| 25-11-2025<br>09:30 am<br>10:30 am<br>01:30 pm | లేఖా రచన<br>కథా రచన, కవితా రచన<br>చిత్రలేఖనం పోటీలు | శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్,<br>3వ లైన్, శ్యామలానగర్,<br>గుంటూరు,<br>0863-2232405,<br>9390115480 |
| 10-12-2025<br>09:00 am<br>06:00 pm | గాత్రం, వాద్యం,<br>బృందగానం పోటీలు<br>లలితకళా ఉత్సవం | శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్,<br>3వ లైన్, శ్యామలానగర్,<br>గుంటూరు,<br>0863-2232405,<br>9390115480 |

రిజిస్ట్రేషన్ కోసం QRకోడ్ ను స్కాన్ చేయండి

సమాచారము / సహాయము కొరకు
utsav@svbk.in
7729967489, 886447837
ఉ.8గం. నుండి సా.7గం. వరకు

## ప్రభావతి స్మారక సంగీత పోటీలు



బాల కుటీర్ వ్యవస్థాపకులలో ఒకరైన స్వర్గీయ ప్రభావతి గారికి పిల్లల పట్ల, లలిత కళల పట్ల అమితమైన ప్రేమ. సంగీతమంటే ఎనలేని ప్రీతి. అందుకు ప్రతిగా, ఆమె మధుర స్మృతిగా ప్రతి సంవత్సరం ఆమె వర్ధంతి డిసెంబర్ 10, బాలల సంగీతోత్సవంగా నిర్వహించబడుతున్నది.

**10-12-2025**
**విభాగములు: సీనియర్స్, జూనియర్స్**

గాత్రము, వాద్యము (రాగ ప్రధానం), వాద్యము (తాళ ప్రధానం), బృందగానము

పోటీ సమయము ఉదయం 9:00 గం ॥ కు ప్రారంభం

**నియమాలు :**

గాత్రము (సోలో – త్యాగరాజస్వామి కృతి) : ప్రతి పాఠశాల తరఫున ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు విద్యార్థులకు ప్రవేశం. 3ని॥ లు మించరాదు. ప్రక్క వాద్యములు అనుమతించబడవు. శృతి బాక్సు అనుమతించబడును.

వాద్యము (సోలో – రాగ ప్రధానం / తాళ ప్రధానం) : ప్రతి పాఠశాల తరఫున ఒక్కొక్క పోటీలో ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు విద్యార్థులకు ప్రవేశం. 3ని॥ లు మించరాదు.

బృందగానం (దేశభక్తి గీతాలు) : ప్రతి పాఠశాల తరఫున ఒక్కొక్క విభాగం నుండి 5-6 సభ్యుల బృందమునకు ప్రవేశం. 5ని॥ లు మించరాదు. ప్రక్క వాద్యములు అనుమతించబడవు. శృతి బాక్సు అనుమతించబడును.

## చి. కర్పూరపు దేవీ చైతన్య మరియు శ్రీ కర్పూరపు సూర్యప్రకాష్ స్మారక చిత్రలేఖన పోటీలు



బాల కుటీర్ పూర్వ విద్యార్థిని చి. దేవీ చైతన్యకు మరియు ఆమె తండ్రి సూర్యప్రకాష్ గారికి చిత్రలేఖనం పై ఉన్న ఇష్టానికి గుర్తుగా రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహించబడుతున్నవి.



**25-11-2025**
**విభాగములు: సీనియర్స్, జూనియర్స్**

### చిత్రలేఖనం

అంశము : మధ్యాహ్నం 1:30 గం॥ కు ప్రకటించబడును.
పోటీ సమయము : మధ్యాహ్నం 2:30 నుండి 3:30 వరకు.

**నియమాలు :**

- ప్రతి పాఠశాల తరఫున ఒక్కొక్క విభాగం నుండి అయిదుగురు విద్యార్థులు అనుమతించబడుదురు.
- A4 డ్రాయింగ్ షీట్ ఇవ్వబడును.
- అట్ట, రంగులు, బ్రష్, పెన్సిల్ మొ॥వి తెచ్చుకొనవలెను. ప్రకటించిన అంశంపై చిత్రము గీయవలెను.

**గమనిక :**

1. ఒకే సమయములో జరుగు వేర్వేరు పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు ముందుగా నిర్వాహకులను సంప్రదించగలరు.
2. విజేతల ఎంపికలో న్యాయ నిర్ణేతల నిర్ణయాన్ని గౌరవించవలెను.
3. కార్యక్రమము మరియు పోటీలు నిర్వహించు విషయములో తుది నిర్ణయము నిర్వాహకులదే.

## దేశరాజు రేణుక స్మారక సృజనాత్మక రచనా పోటీలు

బాల కుటీర్ కుటుంబానికి అత్యంత ఆత్మీయురాలైన స్వర్గీయ రేణుక గారి జ్ఞాపకార్థం రాష్ట్రస్థాయి లేఖా రచన మరియు కథా రచన పోటీలు నిర్వహించబడుతున్నవి.



**25-11-2025**
**విభాగములు: సీనియర్స్, జూనియర్స్**

### లేఖా రచన

అంశము : ఉదయం 9:30 గం॥ కు ప్రకటించబడును.
పోటీ సమయము : ఉదయం 10:30 నుండి 11:15 వరకు.

### కథా రచన

అంశము : ఉదయం 10:30 గం॥ కు ప్రకటించబడును.
పోటీ సమయము : ఉదయం 11:30 నుండి 12:30 వరకు.

**నియమాలు:**

- ప్రతి పాఠశాల తరఫున ఒక్కొక్క పోటీలో ఐదుగురు విద్యార్థులు అనుమతించబడుదురు.
- అట్ట, కలము తెచ్చుకొనవలెను.
- కాగితము ఇవ్వబడును.
- ప్రకటించిన అంశంపై లేఖ / కథ వ్రాయవలెను.